TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 148   మంగళవారం 21-01-2025   పేజీలు :06   వేల : 05/-

# దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు

## ◈ రేవంత్ బృందానికి ఘన స్వాగతం పలికిన ప్రవాసులు



**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 20 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఈ రోజు ఉదయం స్విట్జర్లాండ్? లోని జ్యూరిచ్? కు చేరుకుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి బృందానికి జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని ప్రతినిధి బృందం కూడా అదే సమయంలో అక్కడికి చేరుకుంది. జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు, మంత్రులందరూ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల బృందాలు ఫొటోలు దిగారు. దావోస్ సదస్సు తొలి రోజున పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్య స్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే నిర్దిష్టమైన భవిష్యత్తు ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగానే భారీ పెట్టుబడుల లక్ష్యంతో పలు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరుపనుంది.

# మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం

## ◈ గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి
## ◈ అవసరమైన స్థలాన్ని కేటాయించండి
## ◈ ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 20 :** నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ జ్యూూ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది. 1.5.2024 న వీశీష కార్యదర్శి రాసిన లేక ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ �ు హండప్ప/బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లచేసేందుకుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.



# ఎల్బీనగర్ గ్రామంలో ఓపెన్ బోర్ వెల్ ప్రారంభం

## ◈ కార్పొరేట్ సంస్థలు అన్ని మారుమూల గ్రామాలను దత్తత తీసుకోవాలి...
## ◈ మంత్రి సీతక్క పిలుపు

2లో

# రైతు ఆత్మహత్యలపై బిఆర్ఎస్ పార్టీ అధ్యయన కమిటీ

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 20 :** రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ మంత్రికి, కమిషన్ కు, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారికి నివేదిక అందజేత రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితిల పైన భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 9 మంది సభ్యులు గల ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులను అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రి కి, వ్యవసాయ కమిషన్ కు, %దీ=ూ% పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారికి ఒక నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాల పాటు విస్తృతంగా పర్యటించిన అనంతరం రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో గత ఏడాది కాలంలో వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేస్తుందని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్న కారు మరియు కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నాలుగు వందలకు పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపివేసి.. ఇస్తామన్న 15 వేల రూపాయల రైతు భరోసాన్ని కూడా ఎత్తగొట్టడం.. వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతోపాటు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సర్కారు పూర్తిగా చేతులెత్తేయడం వల్లనే రైతన్నలు తీవ్రమైన సంక్షోభంలో కురుకుపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లనే పూర్తిగా రాష్ట్ర వ్యవసాయ రంగం చిన్నాభిన్నమైందని అన్నారు. రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దిక్కులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలన్న సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. 10 సంవత్సరాలపాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన భారత రైతు సమితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రయత్నం చేస్తుందన్నారు. విస్తృత పర్యటనలు అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతన్నల సమస్యల పై, వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు ఎంసి కోటిరెడ్డి, యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ ఉన్నారు.

# ఎల్బీనగర్ గ్రామంలో ఓపెన్ బోర్ వెల్ ప్రారంభం

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 20 :**సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సింక్రొని, ఓపెన్ టెక్స్ట్ సంస్థల సహాయ, సహకారాలతో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి గౌరవ దనసరి అనసూయ సీతక్క గారు విచ్చేసి విద్యార్థులకు 130 సైకిళ్ళు పంపిణీ చేశారు. అలాగే ఎల్బీనగర్ గ్రామంలో బోర్ వెల్ ప్రారంభించారు. అనంతరం సీతక్క గారు మాట్లాడుతూ సింక్రోని, ఓపెన్ టెక్స్ట్ సంస్థలను సహాయ సహకారాలను అలాగే నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ సేవలను కొనియాడారు. అలాగే ములుగు జిల్లా మారుమూల వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం అని, ఇట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గత కొన్ని నెలల నుండి స్వచ్ఛంద సంస్థలను పిలవడం జరిగిందని అందులో భాగంగా గత రెండు నెలల క్రితం వచ్చి మన ములుగు నియోజకవర్గంలో ఆరు గ్రామాలను దత్తత తీసుకుని, గ్రామాల్లో వెనుకబడిన ప్రజల సమస్యలను అవగాహన చేసుకుంటూ ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు, బస్ సౌకర్యం లేని పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయడానికి ఎనలేని కృషి చేసిన నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ యొక్క సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. అలాగే ములుగు జిల్లాలో కనీస బస్ సౌకర్యం లేని గ్రామాలు, ఆర్థికంగా, నాగరికతకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలను పెద్ద వ్యాపార వేత్తలు, సినీ ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు అందరూ కూడా దత్తత తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ములుగు జిల్లాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందని గ్రహించిన ప్రతి నెలకోసారి హైదరాబాద్ నందు గల ప్రైవేట్ కంపెనీలతో ఏజెన్సీ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, అలాగే సరైన అవగాహన లేక వైద్యం అందుబాటులో లేని గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికీ అయిన అభివృద్ధి చెందిన ప్రముఖులు అందరూ మా ములుగు నియోజకవర్గంలోని వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మయూర్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 92 ఫిర్యాదులు

ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా (విజయవాడ) పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఈ రోజు ది.20.01.2025వ తేదిన పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.యస్ గారి ఆదేశాలు మేరకు డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఐ.పి.ఎస్.గారు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 92 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. ఈరోజు అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 24, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 05, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 02, భూవివాదాలకు సంబంధించినవి 23, సైబర్ నేరాలకు సంబంధించినవి 04, వివిధ మోసాలకు సంబంధించినవి 10, దొంగతనాలకు సంబంధించినవి 07, కొట్లాటకు సంబంధించినవి 05, రోడ్డు ప్రమాదానికి సంబంధించినవి 01, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 11, మొత్తం 92 ఫిర్యాదులును స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి ఐ.పి.ఎస్., గారు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# ట్రంప్ పాలన పట్ల ఇయులో భయాందోళనలు...!

బ్రస్సెల్స్ : అమెరికాలో ట్రంప్ అధికారం చేపట్టడం పట్ల యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు కొన్ని పెదవి విరిచాయని, మిగతా దేశాల్లో కూడా మిశ్రమ ప్రతిస్పందనలు వ్యక్తమవుతున్నాయని ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. ట్రంప్ వచ్చిన తర్వాత కేవలం అమెరికాకే మంచి జరగడం కాకుండా ఉక్రెయిన్‌లో, మధ్య ప్రాచ్యంలో శాంతి నెలకొనడానికి దోహదపడవచ్చని మరికొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తన స్వప్రయోజనాలు నెరవేర్చుకునే దిశగా 'అమెరికా ఫస్ట్' అన్న ట్రంప్ నినాదం యూరప్‌ను తీవ్రంగా భయపెడు తోంది. ఇయు వ్యాప్తంగా 22శాతం మంది అమెరికాను మిత్రపక్షంగా భావిస్తుండగా, 51శాతం మంది అవసరమైన భాగస్వామిగా పేర్కొంటున్నాయి. తొమ్మిది శాతం మంది ప్రత్యర్థిగా పేర్కొంటుండగా, మూడు శాతం మంది ప్రతికూల శక్తిగా భావిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 24 దేశాల్లో 28,549మందిపై విదేశీ సంబంధాలపై యురోపియన్ కౌన్సిల్ (ఇసిఎఫ్ఆర్), ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలు సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించాయి. . ట్రంప్ రెండో సారి అధికార పగ్గాలు చేపట్టనుండడం పట్ల భారత్‌లో మోడీ ప్రభుత్వం సంతోషంగా వుంది. ఇక అమెరికా మిత్రపక్షాలైన బ్రిటన్, కొరియా రిపబ్లిక్, ఇయు సభ్య దేశాల్లోని ప్రజలైతే ట్రంప్ పాలన పట్ల అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. యురోపియన్ మిత్రపక్షాలే ఎక్కువ నిరాశావాదాన్ని ప్రకటించా యి. రాబోయే ట్రంప్ ప్రభుత్వం వల్ల అమెరికన్లకు ఎదురుదెబ్బ తగులుతుందని, అంతర్జాతీయ ఘర్షణల పరిష్కారానికి కూడా విఘాతమేర్పడవచ్చని పలువురు పేర్కొన్నారు. ఇక రిపబ్లిక్ ఆఫ్ కొరియాలో అయితే ట్రంప్ పట్ల ఇయు కన్నా ఎక్కువ వ్యతిరేకత నెలకొంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఒక మోస్తరు దేశాలన్నీ ప్రపంచ పోలీస్‌గా అమెరికాను ఇంకెంత మాత్రమూ అనుమతించేది లేదని చెబుతున్నాయి. ఇయులోనే మరో సెక్షన్ ట్రంప్‌ను స్వాగతిస్తోంది.



# రాజ్యాంగంపై 26న తెలంగాణ జాగృతి సెమినార్

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 20 :** 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26 తేదీన తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో "గణతంత్ర భారత్ – జాగ్రత్త భారత్" పేరిట హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో సెమినార్ నిర్వహించనుంది. ఈ సెమినార్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం, సవాళ్లు, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, మహిళా సాధికారత, మైనారిటీలు, బలహీన వర్గాలు, కులగణన వంటి మొత్తం 16 అంశాలపై ఈ సెమినార్ లో చర్చించనున్నారు.భారత రాజ్యాంగం అమలు జరిగిన నాటి నుంచి నేటి వరకు దాని స్ఫూర్తిని అనుసరించి ప్రజలకు దక్కవలసిన హక్కులు ఎంత మేరకు దక్కాయన్న చర్చ జరగాల్సిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి అభిప్రాయపడింది. రాజ్యాంగం పట్ల ప్రజలకు సంపూర్ణ అవగాహన ఏర్పడాల్సిన అవసరం ఉందని పేర్కొంది. రాజ్యాంగ స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకొని పాలకులు అది ప్రతిపాదించిన హక్కులను పౌరులకు దక్కేలా కృషి చేయాలని కోరింది.భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు, ఫలాలను మరింత విస్తృతంగా అన్ని వర్గాల ప్రజలకు దక్కేందుకు ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని, కాబట్టి ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సెమినార్ లో ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో నవీన్ ఆచారి , చరణ్ పసుల, శ్రీకాంత్ గౌడ్, లింగం , డాక్టర్ సత్య , వసుమతి, కృష్ణ కిషోర్ , శ్రీనివాస్ గౌడ్ , మాడ హరీష్ రెడ్డి , జన్ను రాజు , అశోక్ యాదవ్ , గాజుల అరుణ్ పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

**హైదరాబాద్ (మన వెలుగు) జనవరి 20 :** గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్... పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రివర్యులు నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది.



# ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందే నిరసన సెగ

వాషింగ్టన్ : అమెరికా 47వ అధ్యక్షుడుగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపడుతున్న తరుణంలో వాషింగ్టన్ నగరం నిరసనలతో హోరెత్తింది. ట్రంప్ విధానాలను నిరసిస్తూ వేలాది మంది ప్రజలు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'ట్రాన్స్ లివ్స్ మ్యాటర్', 'స్టాండప్%ౌ% ఫైట్ బ్యాక్', ట్రస్ట్ బ్లాక్ ఉమెన్', 'ఉరు కాంట్ బీ సైలెంట్' అంటూ వారంతా నినాదాలు చేశారు. 'సఖి ఫర్ సౌత్ ఆసియా సర్వైవర్స్' సహా పలు స్వచ్ఛంద సంస్థలు పీపుల్స్ మార్చ్ పేరిట నిరసన చేపట్టాయి. పీపుల్స్ మార్చ్‌ని గతంలో ఉమెన్స్ మార్చ్ అని పిలిచే వారు. 2017 నుంచి ప్రతి సంవత్సరం ఇది జరుగుతోంది. ట్రంప్ వ్యతిరేక పోస్టర్లు, బ్యానర్లను ప్రదర్శించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టెస్లా యజమాని ఎలన్ మస్క్ సహా ట్రంప్ సన్నిహిత మద్దతుదారులను కూడా వారు వదిలిపెట్టలేదు. 2017 జనవరిలో ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు సైతం వీరు ఇదే రకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. నగరంలోని మూడు వేర్వేరు పార్కుల నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలు లింకన్ మెమోరియల్ సమీపాన కలిసిపోయాయి. 'ఫాసిజా నికి తలవంచబోమని సమాజానికి చాటిచెప్పేందుకే భారీ ప్రదర్శన చేపట్టాం' అని పీపుల్స్ మార్చ్ తెలి పింది. ప్రమాణస్వీకారానికి ముందు అనేక కార్యక్రమాలకు హాజరయ్యేం దుకు ట్రంప్ ఇప్పటికే వాషింగ్టన్ చేరుకున్నారు. అదే సమయంలో నిరసన ప్రదర్శనలు జరగడం గమనార్హం. అబార్షన్ యాక్షన్ నౌ, టైమ్ టూ యాక్ట్, సిస్టర్‌సాంగ్, ఉమెన్స్ మార్చ్, పాప్యులర్ డెమొక్రసీ ఇన్ యాక్షన్, హర్రియట్స్ వైల్డెస్ట్ డ్రీమ్స్, ది ఫిమినిస్ట్ ఫ్రంట్, నౌ, ప్లాన్డ్ పేరెంట్‌హుడ్, ది నేషనల్ ఉమెన్స్ లా సెంటర్ యాక్షన్ ఫండ్, సియర్రా క్లబ్, ఫ్రంట్‌లైన్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ ప్రదర్శనలో భాగస్వాములయ్యాయి. న్యూయార్క్, సియాటెల్, చికాగో వంటి ఇతర నగరాలలోనూ నిరసన ప్రదర్శ నలు జరిగాయి. మహిళలు, సమానత్వం, ఇమ్మిగ్రేషన్ కు మద్ద తుగా వచ్చామని బ్రిట్టానీ మార్టినెస్ అనే యువతి చెప్పారు. ట్రంప్ విధానాలు, విలువలపై నిరసనకారులు మండిపడ్డారు.



# రష్యా-ఇరాన్ భద్రతా ఒప్పందం 'చరిత్రాత్మకం'



మాస్కో : రష్యా, ఇరాన్ లు "చరిత్రాత్మక ఒప్పంద"తో తమ సహకారాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకువెళ్లాయని మాస్కోకు చెందిన వాల్దారు డిస్కషన్ క్లబ్‌లో మధ్యప్రాచ్య నిపుణుడు ఫర్హాద్ ఇబ్రహిమోవ్ అన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ శుక్రవారం మాస్కోలో ఒక ప్రధాన ద్వైపాక్షిక భద్రతా ఒప్పందంపై సంతకం చేశారు. రాబోయే 20 సంవత్సరాల పాటు ఈ ద్వైపాక్షిక ఒప్పందంతో ఏర్పడిన వ్యూహాత్మక భాగస్వామ్యం ఆధారంగా రష్యా, ఇరాన్ లు సమగ్ర భద్రత, నావికా, ఆర్థిక, మానవతా సహకారాన్ని పెంచుకుంటాయి. "ఈ ఒప్పందం నిజంగా చారిత్రాత్మకం. రష్యా, ఇరాన్ లు పరస్పర సహకారంలో కొత్త స్థాయికి చేరుకున్నాయి"అని ఇబ్రహిమోవ్ అన్నారు. రెండు బ్రిక్స్ దేశాలు సారూప్య ప్రపంచ దృక్పథాలను కలిగివున్నాయని, ఇవి కీలక వ్యూహాత్మక భాగస్వాము లుగా ఉంటాయని ఆయన అన్నారు. మధ్య ప్రాచ్యంలో తమ సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే రష్యా ఇరాన్‌ను అత్యంత విలువైన భాగస్వామిగా చూస్తుంది. "వాస్తవానికి, ఇరాన్ చాలా కాలంగా రష్యాను దాని అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వాములలో ఒకటిగా భావిస్తోంది. కొన్నిసార్లు మాస్కోను మిత్రదేశంగా కూడా అభివర్ణిస్తోంది" అని ఇబ్రహిమోవ్ పేర్కొన్నారు. "అంతర్జాతీయ సంబంధాల వ్యవస్థలో కొత్త ప్రపంచ క్రమాన్ని ఏర్పరచడంలో సహాయపడే శక్తిగావుండే సామర్థ్యం ఇరాన్ కు ఉందని రష్యా భావిస్తోంది" అని ఆయన అన్నారు. ప్రపంచంలోఅమెరికాను సవాలు చేయగల దేశాలలో రష్యా ఒకటి అని, టెహ్రాన్ అమెరికాను "మొత్తం ప్రపంచం, ముఖ్యంగా మధ్యప్రాచ్యం భద్రతకు అతిపెద్ద ముప్పు"గా చూస్తుందని ఆయన అన్నారు. దశాబ్దాలుగా పాశ్చాత్య ఆంక్షల కింద నివసిస్తున్నందున, ఒప్పందంలోని ఆర్థిక సహకార నిబంధనలు ఇరాన్‌కు చాలా ముఖ్యమైనవి అని ఇబ్రహిమోవ్ అన్నారు. అయినప్పటికీ, ఒప్పందంలోని భద్రతా అంశాలు ప్రత్యేకంగా ఏ దేశానికి వ్యతిరేకంగా లేవని ఆయన నొక్కి చెప్పారు.

## రైతులతో 14న చర్చలకు ఓకే

# కేంద్రం ప్రకటనతో వైద్య సాయం పొందుతున్న దల్లేవాల్



న్యూఢిల్లీ : డిమాండ్ల సాధన కోసం ఆందోళన సాగిస్తున్న పంజాబ్ అన్నదాతలలో చర్చలు జరుపుతామని కేంద్రం ప్రకటించింది. దీంతో నిరవధిక దీక్ష చేస్తున్న 70 ఏళ్ల రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ వైద్య సాయం పొందేందుకు అంగీకరించారు. పంటల కనీస మద్దతు ధరలకు (ఎంఎస్‌పీ) చట్టబద్ధత కల్పించేంత వరకూ నిరవధిక దీక్ష కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌లో నిరసన తెలుపుతున్న రైతులతో ఫిబ్రవరి 14న చండీగఢ్‌లో చర్చలు జరుపుతామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు సంయుక్త కార్యదర్శి ప్రియరంజన్ నేతృత్వంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన అధికారుల ప్రతినిధి బృందం దల్లేవాల్‌తో శనివారం సమావేశమైంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాకు చెందిన ప్రతినిధులతో కూడా అధికారు లు సమావేశమయ్యారు. వైద్య సాయం పొందితే ఆరోగ్యం కుదుటపడు తుందని, అప్పుడు ప్రతిపాదిత సమావేశంలో పాల్గొనవచ్చునని దల్లేవాల్‌కు అధికారులు నచ్చచెప్పారు. అందుకు దల్లేవాల్ అంగీకరించారు. దల్లేవాల్‌కు సెలైన్ ఎక్కించి వైద్య సాయం అందిస్తున్న చిత్రాలను రైతులు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో డిమాండ్లు నెరవేర్చాలని, చర్చలు జరపాలని కోరుతూ దల్లేవాల్‌కు మద్దతుగా నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న 121 మంది రైతులు కూడా ఆదివారం దీక్షలు విరమించారు. ప్రతిపాదిత సమావేశం చండీగఢ్‌లోని మహాత్మాగాంధీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఫిబ్రవరి 14వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుంది. రైతులు నిరసన తెలుపుతున్న కన్నౌరిలో వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి ప్రియ రంజన్ విలేకరులతో మాట్లాడుతూ క్షీణిస్తున్న దల్లేవాల్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కేంద్రం ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని పంపిందని చెప్పారు. చర్చలకు ఆహ్వానిస్తూ దల్లేవాల్, రైతు సంఘాలకు ఆయన లేఖలు కూడా రాశారు. ప్రతిపాదిత సమావేశంలో రైతులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు చర్చలు జరుపుతారని ఆయన తెలిపారు.

# నా కుమారుడికి ఉరిశిక్ష విధించినా అభ్యంతరం లేదు

కోల్‌కతా : తన కుమారుడికి ఉరిశిక్ష విధించాలని కోర్టు నిర్ణయిస్తే అభ్యంతరం లేదని నిందితుడు సంజయ్ రాయ్ తల్లి ఆదివారం తెలిపారు. కోల్‌కతా అభయ కేసులో సివిక్ పోలీస్ వాలంటరీ సంజరు రారుని దోషిగా నిర్ధారిస్తూ సిల్దా కోర్టు శనివారం తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. శిక్ష వివరాలను సోమవారం వెల్లడించనుంది. ఈ తీర్పుపై సంజయ్ రాయ్ తల్లి మాలతీరారు (70) స్పందించారు. ముందు మీడియాతో మాట్లాడేందుకు కొద్దిగా సంకోచించారు. ఒక మహిళగా, ముగ్గురు కుమార్తెల తల్లిగా బాధితురాలి తల్లి ఆవేదన, బాధ తనకు తెలుసునని అన్నారు. హత్యాచారానికి గురైన ట్రైనీ వైద్యురాలు కూడా తన కుమార్తెలాంటిదేనని అన్నారు.అతని నేరం రుజువైనందున కోర్టు అతనిని ఉరితీయాలని నిర్ణయించినా ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. తల్లిగా ఒంటరిగా ఏడుస్తానని, కానీ, తలరాతను అంగీకరించాల్సిందేనని ఆదేవన వ్యక్తం చేశారు. కోర్టు విచారణ సమయంలో కాని, లాకప్‌లో కాని సంజరు రారుని కలిశారా అని మీడియా ప్రశ్నించ లేదని, ఎందుకు కలవాలని సమాధానమిచ్చారు.

# నైజీరియాలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

అబూజ: ఉత్తర మధ్య నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలి దాదాపు 70మంది మరణించినట్టు అధికారులు శనివారం ధ్రువీకరించారు. నైజర్ రాష్ట్రంలోని సులేజా ప్రాంతంలో కొంతమంది జనరేటర్ ఉపయోగించి ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి పెట్రోల్ పంపు చేస్తున్న క్రమంలో ఈ పేలుడు జరిగింది. పెట్రోల్‌ను పంపు చేస్తున్న సిబ్బందితో పాటు చుట్టుపక్కల పదుల మీటర్ల దూరంలో ఉన్నవారు కూడా మరణించినట్టు నైజీరియా అత్యవసర ప్రతిస్పందన ఏజెన్సీ వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఆఫ్రికా ఖండంలోనే అత్యంత జనాభా కలిగిన నైజీరియాలో సరుకు రవాణాకు సమర్థవంతమైన రైల్వే వ్యవస్థ లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. గతేడాది సెప్టెంబర్‌లో నైజర్ రాష్ట్రంలో పెట్రోల్ ట్యాంకర్, ట్రక్కు ఢకొనెడం వల్ల దాదాపు 48మంది మృతిచెందారు. నైజీరియా ఫెడరల్ రోడ్ సేఫ్టీ లెక్కల ప్రకారం, 2020లో 1531 పెట్రోల్ ట్యాంకర్ ప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదాల్లో 535 మంది మరణించారు, 1142 మంది గాయపడ్డారు.

# ట్యాక్స్ టెర్రరిజానికి అంతం పలకండి



న్యూఢిల్లీ : ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డంకిగా ఉన్న 'రైడ్ రాజ్, ట్యాక్స్ టెర్రరిజానికి' అంతం పలకాలని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. త్వరలో కేంద్రబడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరాం రమేష్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశీయ తయారీ రంగంలో ఉద్యోగాలను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని, వేతనాలు, కొనుగోలు శక్తిని పెంచడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇలాంటి చర్యలు దేశీయ వ్యాపార రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని చెప్పారు. 'జిఎస్‌టి, ఆదాయపు పన్ను రెండింటినీ కవర్ చేసే బైజాంటైన్, శిక్షాత్మక, ఏకపక్ష పన్ను విధానం ట్యాక్స్ టెర్రరిజానికి సమానం. ఇది దేశపు శ్రేయస్సుకు గొప్ప ముప్పు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డంకి' అని జైరాం రమేష్ విమర్శించారు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో జిడిపిలో 30 శాతం వరకూ ఉన్న ప్రైవేట్ దేశీయ పెట్టుబడులు పదేళ్లలో 20 శాతానికి దిగజారిపోయాయని అన్నారు. పెట్టుబడులు క్షీణించడంతో వలసలు భారీగా పెరుగుతున్నాయని, గత దశాబ్ద కాలంలో 17.5 లక్షల మంది భారతీయులు ఇతర దేశాల పౌరసత్వాన్ని స్వీకరించారని తెలిపారు. 2022 నుంచి 2025 మధ్యకాలంలో దాదాపు 21,300 మంది మిలియనీర్లు దేశం విడిచిపోయినట్లు ఒక అంచనా అని జైరాం రమేష్ వెల్లడించారు. ఇలాంటి పరిస్థితికి మూడు ముఖ్య కారణాలు అని రమేష్ తెలిపారు. ఇందులో మొదటిది సంక్లిష్టమైన జిఎస్‌టి అని, ప్రస్తుతం జిఎస్‌టిలో సెస్‌లతోసహా వంద వరకూ వివిధ ట్యాక్స్ రేట్లు ఉన్నాయని చెప్పారు. ఇలాంటి గందరగోళపు రేట్లతో 2023 %-% 24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.01 లక్షల కోట్ల జిఎస్‌టికి దారితీసిందని, ఇది అంతకుముందు ఏడాది కంటే దాదాపు రెట్టింపు అని వెల్లడించారు. 2023-24లో రికార్డు స్థాయికి (85 బిలియన్ డాలర్లకు) వాణిజ్య లోటు చేరడం రెండో కారణమని, స్తబ్దుగా ఉన్న వేతనాలు మూడో కారణమని తెలిపారు. ఇలాంటి తిరోగమన విధానాలు భారత్‌పై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని విమర్శించారు.

# మహాకుంభ్‌మేళాలో పేలిన సిలిండర్




యుపి: మహాకుంభ్ మేళాలో ఆదివారం సిలిండర్ పెద్ద అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 19లో 18 గుడారాలు దగ్ధం అయ్యాయి. అయితే ఈ దుర్ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. 18 గుడారాలకు మంటలు పాకడంతో వెంటనే 15 అగ్నిమాపక శకటాలను తరలించామని, మంటలను ఆర్పేశామని కుంభ్‌మేళా ప్రధాన అగ్నిమాపక అధికారి ప్రమోద్ శర్మ తెలిపారు. దీనికి ముందు అఖాడా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జీ భాస్కర్ మిశ్రా మాట్లాడుతూ మహాకుంభ్ మేళా సెక్టార్ 19లో రెండు ఎల్‌పిజి సిలిండర్‌లు పేలాయి, దాంతో క్యాంపుల్లో పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. అయితే మంటలని అధికారులు సకాలంలోనే అదుపులోకి తెచ్చారు. కాగా మహాకుంభ్ అధికారిక 'ఎక్స్' పోస్ట్‌లో 'ఇది చాలా విషాధకరం! మహాకుంభ్ మేళాలో జరిగిన అగ్నిప్రమాదం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. అధికారులు వెంటనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ఆ గంగా మాతను ప్రార్థిస్తున్నాం' అని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం తాలూకు మంటలు, పొగకు సంబంధించిన వీడియో క్లిప్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ ఆందోళనను వ్యక్తం చేయడమేకాక, ప్రభుత్వం సత్వరంగా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాలని కోరింది. 45 రోజుల మహాకుంభ్ మేళా 2025 పౌష్య పూర్ణిమా నాడు(జనవరి 13)న మొదలయింది. ఇప్పటి వరకు 7.72 కోట్ల మంది త్రివేణి సంగంలో పవిత్ర స్నానం ఆచరించారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణల తరువాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించి, 477 తిరస్కరించారు. 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ప్రకటించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రుల కుమారులైన బిజెపికి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో కేజ్రీవాల్‌తో తలబడుతున్నారు. ఈస్థానం నుంచి అత్యధికంగా 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు. పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. కేజ్రీవాల్‌ను ఎన్నికల్లో ఓడించలేని బిజెపి ఆయనను చంపేయాలని అనుకుంటోందని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొన్న కేజ్రీవాల్ కారుపై శనివారం రాళ్లదాడి జరిగిన నేపథ్యంలో ఎంపి సంజరు సింగ్‌తో కలిసి అతిషి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'కేజ్రీవాల్‌పై దాడి చేసి, కారుపై రాళ్లు విసిరిన వ్యక్తులు తీవ్రమైన నేరస్థులు. వారిపై దోపిడి, హత్యాయత్నంతో ఇప్పటికే కేసులు నమోదై ఉన్నాయి' అని తెలిపారు. కేజ్రీవాల్‌పై దాడిలో పాల్గొన్న రాహుల్ అలియాస్ షంకీ పర్వేష్ వర్మకు 'అత్యంత సన్నిహితుడు' అని చెప్పారు.

# బాబా రామ్‌దేవ్‌పై అరెస్ట్ వారెంట్




తిరువనంతపురం : పతంజలి ఆయుర్వేద్ ప్రజలను తప్పుదోవపట్టించే ప్రకటనలు ఇస్తోందని దాఖలైన ఫిర్యాదుపై కేరళలోని పాలక్కడ్ జిల్లా కోర్టు బాబా రామ్‌దేవ్, ఆయన సన్నిహితుడు ఆచార్య బాలకృష్ణలపై బెయిలబుల్ వారంట్లు జారీ చేసింది. కేరళకు చెందిన ఓ వైద్యుడు మూడేళ్ల క్రితమే ఈ అంశంపై కేంద్రానికి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత కేరళలో పది కేసులు, ఉత్తరాఖండ్‌లో ఒక కేసు నమోదయ్యాయి. కన్నూర్‌కు చెందిన ఆప్తమాలజిస్ట్ కెవి బాబు దాఖలు చేసిన పలు ఫిర్యాదులను పురస్కరించుకొని కేరళ ఔషధ నియంత్రణ విభాగం రాష్ట్రంలోని తన కార్యాలయాలన్నింటికీ ఆదేశాలు జారీ చేసింది. 1954 డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ (అభ్యంతరకర ప్రకటనలు) చట్టాన్ని ఉల్లంఘించినందుకు పతంజలిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. కొన్ని పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు బిపి, సుగర్ వ్యాధులను నయం చేస్తాయని, ఇతర ఆరోగ్య సమస్యలను కూడా తీరుస్తాయని వ్యాపార ప్రకటనలు ఇచ్చారు. ఇలాంటి ప్రకటనలు జారీ చేయడాన్ని డిఎంఆర్ చట్టం నిషేధిస్తోంది.

# బీసీ ఆజాది సైకిల్ యాత్ర మొదటి రోజు ప్రారంభమైంది



**కూకట్పల్లి (మన వెలుగు) జనవరి 20 :** జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కిలాసాపూర్ నుండి బీసీ ఆజాది సైకిల్ యాత్ర మొదటి రోజు ప్రారంభమైనది పంచాయతీ ఎన్నికల్లో కామారెడ్డిలో డిక్లరేషన్ చేసినటువంటి 42 శాతం రిజర్వేషన్ అమలుపరచాలని అర్థశాస్త్రమని కేవలం ఒక శాతం మాత్రమే దాంట్లో పేదలు ఉన్నారని దేశవ్యాప్తంగా జరిగే జాతీయ జన గణ లో చేర్చాలని బీసీలు ఎన్నికల్లో ఐక్యంగా పోరాటం చేయాలని తీర్పునిచ్చారు తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బత్తుల సిద్దేశ్వర అధ్యక్షతన పర్వత సతీష్ కుమార్ అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి హిందూ బీసీ మహాసభ ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భక్తుల రామ్ నర్సయ్య కోశాధికారి చింతల వెంకటస్వామి మీడియా ఇంచార్జ్ పంతుల మల్లయ్య పటేల్ చాపపర్తి కుమార్ గాడిగే పర్వతం వెంకటేశ్వర్లు తమ్ముడు బోయిన అర్జున్ మాడబోయిన కనకరాజు తదితరులు సైకిల్ యాత్రలో పాల్గొన్నారు సుమారు 22 కిలోమీటర్లు రాత్రి 6 గంటల వరకు పూర్తి చేయడం జరుగుతుంది.

# తెలంగాణలో పేదలందరికీ ఉచిత వైద్యం,విద్య అందిస్తాం




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 20 :** రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఉచిత విద్య వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో జగిత్యాల అర్బన్ రూరర్ రాయికల్ బీర్పూర్ సారంగాపూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ కన్నా కాంగ్రెస్ పాలన మెరుగ్గా సాగుతోందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన త్వరలోనే రేషన్ కార్డుల జారీ చేస్తామన్నారు. లిస్టులో పేర్లు రాని దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు, ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి బండ శంకర్ జున్ను రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 20 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి సూచన మేరకు తాండ్ర సత్యనారాయణరావు యశ్వంత రావుపేట ఆర్థిక సహాయం తో బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద రెండు సోలార్ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.సిసి కెమెరాల ఏర్పాటుకు సహాయం చేసిన సత్యనారాయణ రావు ను ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. మండలంలోని ప్రతి కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.




# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

### - జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 20 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# మన వెలుగు నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ అనిల్

**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) జనవరి 20 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ సోమవారం మన వెలుగు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఎస్ఐ అనిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ అనేక విషయాలు వెలికి తీసి ప్రజలను మేల్కొల్పాలని మన వెలుగు ఎప్పటికైనా ఇలాగే ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన సంవత్సరాలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని తెలిపారు. అనంతరం మన వెలుగు రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రైవేట్ స్కూల్ బస్సులు తనిఖీ చేసిన ఎస్ఐ సతీష్



**గొల్లపెల్లి (మన వెలుగు) జనవరి 20 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం స్కూల్ బస్సులను తనిఖీ చేసిన గొల్లపెల్లి ఎస్సై సతీష్ రోడ్డు రహదారి భద్రత మాసోత్స వంలో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్సై సిహెచ్ సతీష్ గొల్లపల్లి మండల పరిధిలో గల ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలో భాగంగా ప్రతి స్కూల్ బస్సులో ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనీ డ్రైవర్ క్లీనర్ ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దని స్కూల్ బస్సులకు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్,ఆర్ సి ఇన్సూరెన్స్ అన్ని సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు మరియు డ్రైవర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ధర్మపురి ఆలయ అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 20 :** జగిత్యాల జిల్లా ధర్మపురి ఆలయ అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నుంచి విధులు మంజూరు చేస్తానని పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ హామీ ఇచ్చారు. ఈ రోజు ధర్మపురి పట్టణంలో 15 కోట్ల వ్యయంతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు ఎంపీ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 15 కోట్ల టియుఎఫ్ఐడీసీ నిధులతో ధర్మపురి పట్టణం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. తలాపున గోదావరి ప్రవహిస్తున్న ధర్మపురి పట్టణంలో నీటి ఎద్దడి సమస్య ఉండడం బాధాకరమని అన్నారు.గత ప్రభుత్వం లో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయులు ఉన్న నీటి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. అమృత్ పథకం కింద రూ.2 కోట్ల వ్యయంతో తాగునీటి సమస్య కోసం కేటాయిస్తామని తెలిపారు.ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన హామీలను నెరవేస్తామన్నారు. గతంలో ధర్మపురిలో గోదావరి వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు విశాఖ ట్రస్ట్ ద్వారా ఆదుకున్నామని గుర్తు చేశారు ధర్మపురి కరకట్ట నిర్మాణం గురించి కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.




# పిల్లల భద్రతే మాకు ముఖ్యం, రోడ్డు ప్రమాద నివారణలో అందరూ భాగస్వాములు కావాలి

- ▷ స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం
- ▷ విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి చే జరిచేయబడిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలి
- ▷ స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి. ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు ) జనవరి 20 :** రోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా లో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నరు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సంధర్భంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, డిటివో శ్రీనివాస్, ఆర్ఐ వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు,పోలీస్ సిబ్బంది , స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.



# మండల విద్యాశాఖాధికారికి మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ వినతి

**మెట్ పల్లి (మన వెలుగు) జనవరి 20 :** తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మెట్పల్లిలోని మండల విద్యాశాఖ అధికారికి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ వారు పెరుగుతున్న ధరల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వారానికి మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని ఆదేశించారు వీటి ధర ఒక కోడి గుడ్డుకు 5/ రూపాయల చొప్పున ఇస్తామన్నారు కానీ మార్కెట్ ధర రూ:లు 8/ గా ఉన్నాయి దీనికి అదనంగా 3/ రూ: నష్టపోతున్నామన్నారు కావున మార్కెట్ ధరలకు అనుకూలంగా కోడిగుడ్డు ధరలు లేనందువలన విద్యార్థులకు అందించలేమని ప్రభుత్వమే పూర్తిగా కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు అలాగే ప్రభుత్వం చెల్లిస్తామన్న రూ:10,000 వేతనం వెంటనే చెల్లించాలి మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి రూ: 25/ చెల్లించాలి వంట సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు జీవిత బీమా సౌకర్యం కల్పించాలి గత 9 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎండి ఉస్మాన్ మధ్యాహ్న భోజన వర్కర్స్ పి సులోచన, కే సరస్వతి, లావణ్య, గంగు, భారత, శారద, భూమన్న, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు




# మాదిగల మహా ప్రదర్శనకు బీసీలుగా మద్దతిద్దాం

## - మహా ప్రదర్శన ర్యాలీ ని విజయవంతం చెయ్యాలి

## - బీసీ నేత దరువు అంజన్న

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 20 :** జగిత్యాల కేంద్రంలోని చింతకుంట మాదిగ సంఘ భవన్ పాత్రికేల సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న హాజరై మాట్లాడుతూ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని, వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని,ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ జరపతల పెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న పిలుపునిచ్చారు.ఉద్యమకారులు,కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ మహా ప్రదర్శనకు ఎస్టీ,బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు అలాగే ఈనెల 24న మంద కృష్ణమాదిగ గారు జగిత్యాల వస్తున్న సందర్భంగా బీసీ మేధావులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎంఎస్సి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,బొనగిరి కిషన్,సీనియర్ నాయకులు బాలే శంకర్,రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్ నియోజకవర్గ ఇన్చార్జి నక్క సతీష్ కో ఇన్చార్జి పొందేటి సునీల్ పట్టణ అధ్యక్షులు బొల్లరపు దివాకర్ రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ ,అర్బన్ మండల అధ్యక్షులు బాపురపు గంగారాం, గౌరవ అధ్యక్షులు,సంగేపు ముత్తు ,తదితరులు పాల్గొన్నారు.



# ఓ ఇంటివాడైన నీరజ్ చోప్రా

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా పెళ్లి బంధంతో ఓ ఇంటివాడయ్యాడు. హిమానీతో నీరజ్ చోప్రా వివాహం రెండు రోజుల క్రితం జరగ్గా.. ఈ విషయాన్ని నీరజ్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. పెళ్లి ఫొటోలను సోషల్ మీడియా వేదికగా నీరజ్ చోప్రా షేర్ చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఇరు కుటుంబాలకు చెందిన వారు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరిగినట్లు తెలుస్తోంది. తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినట్లు నీరజ్ పేర్కొన్నాడు. సోనీపట్ ప్రాంతానికి చెందిన హిమానీ ప్రస్తుతం అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. నీరజ్ చోప్రా వరుసగా రెండుసార్లు ఒలింపిక్స్ (ట్యోక్యో, పారిస్)లో జావెలిన్ త్రోలో పతకాలు కైవసం చేసుకోవడం తెలిసిందే. తన మ్యారేజ్‌కు సంబంధించి ఎలాంటి ముందస్తు ప్రకటన చేయని నీరజ్ చోప్రా.. ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వేదికగా పెళ్లికి సంబంధించి 3 ఫొటోలను షేర్ చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఇందులో తన తల్లితో దిగిన ఓ ఫొటో కూడా ఉంది. కొత్త జంటకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, ప్రముఖులు విషెస్ తెలియజేస్తున్నారు.



# బ్యాంకులు, ఎటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

## - ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జనవరి 20 :** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా పరిధి లో పె 129 బ్యాంకులు, సుమారు 90 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఏటీఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు, ఏటీఎం ల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.బ్యాంక్,ఏటీఎం ల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు.సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా డివిఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డివిఆర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు.ఏటీఎం లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్‌లైన్ మరియు పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.ఈ సమావేశం లో డిఎస్పీ రఘు చందర్,ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు









# పురుషుల ఖో-ఖో ప్రపంచకప్ టైటిల్ గెలిచిన భారత్..

ఖో ఖో మొదటి ప్రపంచ కప్ ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జరిగింది. ఈ టోర్నీలో భారత మహిళలు, పురుషుల జట్ల నుంచి బలమైన ఆట కనిపించింది. నేపాల్‌ను ఓడించి భారత మహిళల జట్టు టైటిల్‌ను గెలుచుకుంది. ఆపై భారత పురుషుల జట్టు కూడా చరిత్రాత్మక ప్రదర్శన చేసింది. పురుషుల ఖో-ఖో ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ భారత్, నేపాల్ జట్ల మధ్య జరిగింది. టోర్నీలో తొలి మ్యాచ్ కూడా ఈ రెండు జట్ల మధ్యే జరిగింది. అప్పుడు టీమ్ ఇండియా గెలిచింది. ఫైనల్‌లో కూడా అదే జరిగింది. భారత జట్టు నేపాల్‌ను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 54-36 తేడాతో నేపాల్‌పై విజయం సాధించింది. ఆఖరి మ్యాచ్‌లో నేపాల్ జట్టు టాస్ గెలిచి డిఫెన్స్ ఎంచుకుంది. అయితే, భారత జట్టు పటిష్టంగా ఆరంభించింది. టర్న్ 1లో అటాకింగ్ చేసిన భారత జట్టు మొత్తం 26 పాయింట్లు సాధించింది. అదే సమయంలో, టర్న్ 2 లో దాడి చేస్తున్నప్పుడు, నేపాల్ జట్టు 18 పాయింట్లు సాధించగలిగింది. దీని కారణంగా భారత జట్టు 8 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించింది. ఆ తర్వాత టర్న్ 3లో టీమ్ ఇండియా 54 పాయింట్లను తాకి 26 పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. చివరి మలుపులో నేపాల్ 8 పాయింట్లు సాధించగలిగింది. దీని కారణంగా భారత జట్టు ఏకపక్షంగా గెలిచింది. పురుషుల ఖో-ఖో ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. ఈ సమయంలో, భారత పురుషుల జట్టు నేపాల్, పెరూ, బ్రెజిల్, భూటాన్‌లతో గ్రూప్-ఏ లో ఉంది. గ్రూప్ దశలో టీమ్ ఇండియా నుంచి బలమైన ప్రదర్శన కనిపించింది. ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తోంది. భారత జట్టు 42-37తో నేపాల్‌ను ఓడించి టోర్నీని ప్రారంభించింది. ఆ తర్వాత బ్రెజిల్‌ను 64-34తో ఓడించింది. అదే సమయంలో పెరూపై 70-38 తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత భూటాన్‌ను కూడా 71-34తో ఓడించింది. అదే సమయంలో నాకౌట్ మ్యాచ్‌ల్లో కూడా టీమ్ ఇండియా ఏకపక్షంగా విజయం సాధించింది. క్వార్టర్స్‌లో శ్రీలంకను 100-40 తేడాతో ఓడించింది. ఆ తర్వాత సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాపై 60-18తో విజయం సాధించింది. ఈ బలమైన ప్రదర్శన కారణంగా, భారత పురుషుల జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది.



# భరత జాతి లబ్దప్రతిష్టుడు


భారత దేశం ఔన్నత్యాన్ని విదేశాలకు చాటిచెప్పిన హిందూ సన్యాసి స్వామి వివేకానంద. తన భావాలను సమాజానికి పంచి, మేల్కొలిపిన మహామనిషి ఆయన. స్వదేశంలోనే కాక విదేశాలలోనూ తమ ఉపన్యాసాలతో జీవిత పరమార్థాన్ని బోధించి, ప్రజలను జాగృతం చేసిన ప్రాసం గి కుడు. వివేకానందుడు. పాశ్చాత్య దేశాలలో అడుగిడి, హిందూమత ప్రాశస్త్యాన్ని చాటి చెప్పిన మొట్ట మొదటి హిందూ సన్యాసి వివేకానందుడు. 1863 జనవరి 12న పుష్య బహుళ సప్తమి నాడు బ్రిటిష్ బెంగాలు ప్రెసిడెన్సీ లోని, పశ్చిమ బెంగాల్ నందలి నేటి కోల్కతాలో జన్మించాడు. నరేంద్ర నాథునిగా నామాంకితుడైన వివేకానందుడు, బాల్యం నుండి రోజూ ధ్యానం చేసేవాడు. సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను చూపేవాడు. వారు ఏది అడిగినా ఇచ్చేవాడు. పువ్వు పుట్టగానే పరిమళం ఇస్తుందన్నట్లుగా చిన్ననాటినుండే, నిస్వార్థ గుణం ఆధ్యాత్మిక చింతనత అలవడ్డాయి. నరేంద్రుడు ఆట పాటలలో, చదువులో ముందుంటూ ఏకసంతాగ్రహిగా ఉండేవాడు. ఆయన జ్ఞాపక శక్తి అమోఘం. 1880 వరకు మెట్రిక్యులేషన్ పూర్తి చేసి కళాశాలలో చేరాడు. చరిత్ర, సైన్సు తోపాటు పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని ఆపోసన పట్టి, రోజురోజుకు జ్ఞాన తృష్ణ పెరుగుతూ, దైవం గురించి తెలుసు కోవాలని ఆసక్తి కనబరిచే వాడు. మూఢ నమ్మకాలను విడిచి పెట్టినా, సత్యాన్ని కనుగొనలేక పోయాడు. తన సందేహాలకు పండితులతో వాదనలు సంతృప్తిని ఇవ్వలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తాను భగవంతుని కనుగొని ఉన్నానని చెప్పగా నరేంద్రుడు విన్నాడు. ఒకసారి మిత్రులతో కలిసి ఆయనను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. రామకృష్ణుడు భగవంతుని



సంభాషణలో శిష్యులతో సంభాషిస్తూ ఉన్నాడు. నరేంద్రుని దృష్టి ఆయనపై పడి, కొద్దిపాటి మానసిక కల్లోలానికి లోనై, పాత జ్ఞాపకాలు ఏవో తట్టి లేపుతున్న అనుభూతికి గురయ్యాడు. నరేంద్రుని ఆకర్షణీయమైన రూపాన్ని చూసిన రామకృష్ణుడు, ఆశ్చర్యచకితుడై నీవు పాడగలవా? అని ప్రశ్నించి, నరేంద్ర నోట రెండు బెంగాలీ ఈ పాటలు విని, తాదాత్మ్యం చెంది, నరేంద్రుని తన గదికి తీసుకెళ్లి భుజం తట్టి ఇంత ఆలస్యమైనది ఏమిటి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసి చూసి అలసి పోతున్నా. నా అనుభవాలన్ని సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నా. నీవు సామాన్యుడు కావు. సాక్షాత్తూ దివి నుండి భువికి దిగి వచ్చిన దైవ స్వరూపుడవు. అని కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు రామకృష్ణుడు. తర్వాత మీరు భగవంతుని చూశారా అని నరేంద్రుడు ప్రశ్నించాడు. అవును చూసాను. అవసరమైతే నీకు చూపించగలను అన్నాడు రామకృష్ణుడు. నెల దాటాక ఒకరోజు రామకృష్ణుడు మంచంపై విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, పక్కన కూర్చోమన్నాడు. అలాగే ధ్యానం లోకి వెళ్లి, నరేంద్రుడి ఒడిలో తన కాలును ఉంచాడు. అంతే... నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నన్ను ఏమి చేస్తున్నారు? నా తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలి, అన్న నరేంద్రుని చూసి ఈ రోజుకి ఇది చాలు. అని కాలును తీశాడు. రోజులు గడిచేకొద్ది వారి మధ్య ఆకర్షణ అధికమై, విడిచి ఉండలేని స్థితికి చేరుకున్నారు. నరేంద్రుడు రామకృష్ణుని ముఖ్య శిష్యుడైనాడు. ఆయన చెప్పిన అన్నింటితో ఏకీభవించే వాడు కాదు. ఎప్పటికప్పుడు నరేంద్రుని రామకృష్ణుడు దారికి తెచ్చేవాడు. నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి, సన్యాసత్వం వైపు మొగ్గు చూపాడు. తండ్రి మరణించగా విద్యాసాగర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. గురువుకు గొంతు క్యాన్సర్ సోకి ఆరోగ్యం క్షీణించింది. ఉద్యోగం మాని, గురువు శుశ్రూషలో నిమగ్నమయ్యాడు. మరణించ బోయే రోజున నరేంద్రుని పిలిచి, మృదువుగా తాకాడు. ఆధ్యాత్మిక శక్తులన్నీ శిష్యునికి ధారపోశాడు. రామకృష్ణుని మరణానంతరం, గంగా నది తీరాన రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు నరేంద్రుడు. మిగిలిన శిష్యులతో కలసి సన్యాసిగా మారి, ఆ మఠానికి నాయకుడయ్యాడు, అలా "వివేకానందుడు" అయినాడు. భారతదేశం గృహంగా, ప్రజలను సోదరులుగా భావించాడు. ఆస్తి అంతా ఒక కాషాయ వస్త్రం, కమండలం, శిష్యులు కలిగి, దేశమంతా పర్యటించాడు. పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. నేలమీద నిద్రించాడు. ఆధ్యాత్మిక చర్చలతో కాలం గడిపాడు. మైసూరు మహారాజుతో పరిచయం కలిగి, పండితుల సభలో ఆయన చేసిన సంస్కృత ప్రసంగం మంత్ర ముగ్ధులను చేసింది. అమెరికా వెళ్లి వేదాంతాన్ని ప్రచారం చేసేందుకు, మహారాజు ఖర్చులు భరిస్తానన్నాడు. భాస్కర సేతుపతి పాలిత రామనాడును సందర్శించాడు. రామేశ్వరానికి వెళ్లి చివరకు కన్యాకుమారి చేరాడు. పాశ్చాత్య దేశాలకు వెళ్ళి, అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువలను వారికి వివరించడం ప్రథమ కర్తవ్యంగా భావించాడు. దేశం నలుమూలల నుండి విరాళాలు సేకరించి, ప్రయాణానికి అవసరమైనవి తీసుకొని, 1893 మే 31 న బొంబాయి తీరం నుండి నౌకాయానం చేసి జూలైలో చికాగో చేరుకున్నాడు. ఒక మహిళ పరిచయం కాగా ఆమె ఇంట బస చేశాడు. హిందూ ధర్మం భారతీయ సంస్కృతిపై చిన్న సభలలో ప్రసంగాలు చేశాడు. హార్వర్డ్ విశ్వవిద్యాలయ గ్రీకు విభాగంలో ఆచార్యుడు జాన్ హెన్రీ రైట్ పరిచయ మయ్యాడు. 1893 సెప్టెంబర్ 11న, చికాగో సదస్సు ప్రారంభమైంది. అక్కడ చేరిన ప్రతినిధులలో ఆయన ఆయన చిన్నవాడు. ఉపన్యాసానికి ముందు సరస్వతి దేవిని, గురువును ప్రార్థించాడు. "అమెరికా దేశపు సోదరులారా" అని మధుర కంఠస్వరంతో అనగానే, సభ మూడు నిమిషాలు చప్పట్లతో మార్మోగింది. సమావేశానికి హాజరైన ప్రతివారు. ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు. వార్తా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. అక్కడి ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. అనతి కాలంలోనే స్వామీజీకి ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. వాదనలో ఆయన్ను గెలిచే వారే లేకుండెను. హిందూ మతాన్ని వివరించ గల నైపుణ్యం, వికాస వంతమైన వ్యక్తిత్వంతో, హృదయాలను గెలవ గలిగాడు. స్వామీజీ వల్ల అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో, భారత దేశ గౌరవం పెరిగింది. ఎందరో శిష్యులైనా, ముఖ్యంగా మార్గరెట్ నోబుల్ అనే "సిస్టర్ నివేదిత" భారత దేశానికి వచ్చి ఉండి పోయింది. 1897 జనవరి 15 న మద్రాసు చేరాక రథం మీద ఊరేగించారు. "వ్యక్తి మోక్షమునకు, ప్రపంచ హితమునకు" అనే నినాదంతో, 1897 లో రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు. భవనాలను నిర్మించాడు. ఆయన నేర్పిన ముఖ్యాంశాలలో "జీవుడే దేవుడు" అనేది మంత్రంగా మారింది. పేదవారికి సేవను "దరిద్ర నారాయణ సేవ" గా ప్రతిపాదించాడు. రాను రాను అంతర్ముఖుడైనాడు. 1902 జూలై 4న యథా విధిగా శిష్యులకు బోధనలు చేశాడు. ఉల్లాసంగా గడిపి, రాత్రి తొమ్మిది గంటల సమయాన చిన్నగా అరిచి, లేచి కూర్చొని, దీర్ఘంగా శ్వాస పీల్చి, నెమ్మదిగా శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు. "అందరూ అనుకుంటే నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది". అనే వేదాంత తత్వానికి చెందిన మహా మనీషి వివేకానందుడు. సిద్ధాంతాలు, పిడి వివాదాలు, సంప్రదాయాలు, దేవాలయాలు, మొదలైన వాటి గురించి ఆలోచించకు. మనిషి హృదయాలలో దేదీప్య మానమైన ఆత్మతో పోలిస్తే ఎందుకూ అవి కొరగావు. ఆ వస్తువే "ఆధ్యాత్మిక శక్తి". దాన్ని మొదట సముపార్జించాలి. ప్రతి మతంలో సిద్ధాంతాల్లో ఎంతో కొంత మంచి ఉంటుంది. వాస్తవానికి అన్ని మతాలు ఒకే సనాతన ధర్మం యొక్క అంశాలు. మందలో ఉండకు. వందలో ఉండేందుకు ప్రయత్నించు ప్రయత్నం చేసి ఓడిపో, కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఉండిపోకు. మీ సహచరులకు నాయకత్వం వహించే తలంపు వద్దు. వారికి మీ సేవలు అందించాలి. ఇలా ఎన్నెన్నో హితవచనాలు బోధించాడు. భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినాన్ని, "జాతీయ యువజన దినోత్సవం"గా 1994 లో ప్రకటించింది. అటువంటి మనీషి యుగానికి ఒకరే పుడతారు. ఆయనను సజీవంగా చూస్తూ, బోధనలు వినడం, మనం చేసుకున్న పుణ్యం... అంటూ ఒక ఆంగ్ల పత్రిక వ్యాఖ్యానం స్వామీజీ వైశిష్ట్యాన్ని గుర్తు చేస్తుంది.

# అసమాన నృత్యకళాకారిణి

ప్రముఖ నృత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మృణా ళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నృత్య రంగంలో ఎరుగని వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యా భ్యాసం చేసిన మృణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నృత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మృణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదని అను కున్నారు. ఆమె కుటుంబానికి సన్నిహితులైన పరమాణు శాస్త్ర వేత్త హోమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారా భాయ్ని మృణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మృణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మృణాళిని సారాభాయ్ (1918 మే 11 – 2016 జనవరి 21) భార తీయ సాంప్రదాయ నృత్య కళా కారిణి, నృత్య దర్శకురాలు, నృత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవ స్థాపకురాలు. అహ్మదాబాదు లోని ఈ సంస్థలో నృత్య రీతులు, నాట కాలు, సంగీతం, తోలుబొమ్మ పాటలపై శిక్షణ ఇవ్వడం జరుగు తుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు.మృణాళిని కేరళ లోని మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామి నాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విడ్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నృత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్లో రవీంధ్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యా భ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను



గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంత కాలం అమెరికా సంయుక్త రాష్ట్రా లకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేషన లాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నృత్యం అయిన భరత నాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నృత్యాన్ని "తకఘి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు. మృణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్స రం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు. మృణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాట కాలు, కథలు పిల్లల కోసం రచిం చారు. ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్ కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు.మృణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డు ను అందు కున్నారు. 1997 లో యు.కె లోని న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్చివ్స్ ఇంటర్నేష నలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోని ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నృత్య రంగంలో "మృణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్సలెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత. మృణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం.ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్గా పని చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మృణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోని "రాణి ఆఫ్ ఝాన్సి రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు. మృణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నృత్య కళాకారిణియే. మృణాళిని అహ్మదాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

## ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్తాన్

## జట్టును ఇంకా ఎందుకు ప్రకటించలేదు...?

వచ్చే నెలలో పాకిస్థాన్, యూఏఈ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి 8 జట్లలో ఏడు జట్లు తమ జట్టును ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి జట్లు ప్రకటించేందుకు జనవరి 12 చివరి తేదీగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. భారత్, పాకిస్థాన్ మినహా ఆరు జట్లు గడువుకు ముందే తమ జట్టులను ప్రకటించాయి. 15 మంది సభ్యులతో కూడిన టీమిండియా జట్టును బీసీసీఐ నిన్న ప్రకటించింది. అంతకుముందు ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లను ప్రకటించాయి. ఇప్పుడు అందరూ పాకిస్థాన్ జట్టు కోసం ఎదురుచూస్తున్నారు. జట్టు ప్రకటనలో పాకిస్థాన్ ఎందుకు జాప్యం చేస్తుందనే దానిపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పాకిస్థాన్ జట్టు ప్రకటన ఆలస్యం



కావడానికి సైమ్ అయూబ్ కూడా ఒక కారణం అని తెలుస్తోంది. వాస్తవానికి, అతను దక్షిణాఫ్రికా పర్యటనలో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో చీలమండకు గాయమైంది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకుని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని లండన్కు పంపింది. అతను తన గాయాన్ని సర్జన్ పరీక్షించాడు. లండన్లోని ఇద్దరు ప్రముఖ ఆర్థో సర్జన్లు, డాక్టర్ డేవిడ్ రెడ్ఫెర్న్, లక్కీ జయశీలన్లు అతనిని పరీక్షించారు. ఇటువంటి పరిస్థితిలో